# వీధి వీధి ఇదే కథ

అవసరాల రామకృష్ణారావు



మధూ మళ్ళీ యిల్లు మార్చాడని యింట్లో చేరితే మతిపోయినంత పనయింది నాకు. విశాలమైన గదులు మంచి గాలీ, వెలుతురూ ఆఫీను ఆ వాటాకి ఎటాచ్‌డ్ బాత్‌లా ఉండేది వాడికి. మరేం పొయ్యే కాలం? ఇంత సెన్సిటివ్ అయితే ఎలా?

సాయంకాలం మేం మామూలుగా కలుసు కునే పార్కులో నిలదీశాను. ఇదేం జబ్బని, ఇలా ఎన్నిసార్లు తిరుగుతావని 'నువ్వు ఊఁ కొట్టు మరి, చెప్పాలంటే చాలా ఉంది' ఒక సిగరెట్టు వది సిగరెట్లను వెలిగిస్తుంది అనే సూక్తి రుజువు చేస్తూ అంతా ఓ కథలా ఊదు కొచ్చాడు నా చెవిలో.

వాడికి ఇల్లు అద్దెకిచ్చిన యిల్లాలి పేరు సుందరమ్మగారు. యజమాని అనేవాడు లేక పోలేదు గాని అతగాడు పొద్దుట డ్యూటీకిపోతే రాత్రికిగాని కనపడడు. ఓ వేళ ఏ శలవురోజు అయినా కనపడినా అతని మాట వినకుండా జాగ్రత్తపడగలదు సుందరమ్మ. ఇంటి వాళ్ళు కాక ఆ ఇంట్లో నాలుగు వాటాల వాళ్ళు ఉన్నారు. ఉన్న వాటిలో పెద్దవాటా ఖాళీ అయితే అందులో దిగేడు మధు. వాడికి ఓ పన్నెండేళ్ళ అమ్మాయీ, ఎనిమిదేళ్ళఅబ్బాయీ. మిగిలిన వాటాల వాళ్ళు ఇంచుమించు మధూ లాగే క్రింది మధ్య తరగతికి చెందిన వాళ్ళు. చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటున్న ఓ నలభయ్యయిదు వయస్సు లోపు వాళ్ళు. సుందరమ్మ అదే ఏజ్‌గ్రూప్‌కి చెందింది గాని, 'మీరందరూ ఉన్న ఈ పెద్ద ఇల్లు నాదే సుమా'! అని ప్రకటించడం కోసం కాబోలు, లేని వయసూ పెద్దరికమూ చలాయిస్తూ వుం టుంది. ఇంచుమించు తన వయసే ఉన్న సుందరమ్మ 'అబ్బాయ్ మధూ! మీ ఇంటి పేరు ఏమిటని అన్నావూ?' అని అడిగితే మొదట్లో తెల్లబోయాడుట. ఆ రోజు సాయం కాలం అతని భార్య రేవతి ఆ ఊసెత్తితే....

"మీకేం, మిమ్మల్ని ఏ వరసలో పిలిచినా యిబ్బంది లేదు. నన్ను నోరారా కోడలమ్మా అని పిలుస్తుంది ఆవిడ. తీరా అలా పిలిచాక కోడింటికం పెట్టక తప్పదు కదా!" అని ఫక్కున నవ్వేసింది. ఎలా అన్నా అది నవ్వులాటకి మాత్రం కాదని త్వరలోనే రుజువయింది. ఆ మూడో రోజు ఉదయం, వీధి గది కిటికీ తలుపు తీసిన మధూకి రేవతి వీధి గుమ్మం ముందు పేడనీళ్ళు జల్లడం కనిపించి, ముక్కుని ఎవరో గిల్లినట్లయింది. అతనికి చిన్నప్పట్నుంచీ అతి శుభ్రం మహా శుభ్ర మున్నూ. కాలిగోళ్ళు చీలవేళ్ళూ ఎప్పుడూ ఆపరేషన్ థియేటర్లో అడుగుపెట్టే డాక్టర్లంత నీటుగా ఉంచుకుంటారు. వాళ్ళింట్లో వాళ్ళు ఎప్పుడూ, తినే తిండికంటే వాడే ఫినైలూ, డెట్టాలూ, సబ్బులూ వీటి ఖర్చు ఎక్కువ వాళ్ళకి. ఇవన్నీ రేవతికి ఎంతో చెప్పి ఎన్నో విధాల ఎడ్యుకేట్ చేశాడు ఎప్పట్నుంచో. మరిదేం పని? ఏదో జరగనిది జరిగినట్టు గా[...] చేసిపారేశాడు. రేవతి ఆ పని పూర్తి చేసి[...] పెరట్లోకి పరిగెత్తి ఓ గంటసేపు చేతులు కడ[...] క్కుని, శుభ్రంగా తుడుచుకుని, అతనిక[...] దూరంగా కూచుని నెమ్మదిగా చెప్పింది.

'ఇది అత్తగారి నాలుగిళ్ళ వాకిలి. నల[...] గుర్తో పాటు నారాయణా అనుకోకపోతే[...] ఇలాంటి చోట ఉండలేం. మనకి ఇష్టం లేక[...] పోయినా కొన్ని కొన్నిటిని భరించక తప్పదు[...] మీరలా గావుకేక వేస్తే కలిసి వచ్చేదేం లేదు'

"చాలించు నీ ఉపన్యాసం. ఇంతకుముంద[...] నువ్వు పాచి చేస్తున్నది మన వైపు కాదు. ఆ[...] ఇంటి అంతటికీ కామన్‌గేటు అది.' అక్కడ[...] చెయ్యడానికి నీ ఖర్మ ఏం కాలిందీ?

రేవతి చెప్పింది. ఆవాళ వాళ్ళ దాసీ[...] రాలేదు. కాబట్టి తను చెయ్యవలసి వచ్చిందిట[...] నాలుగిళ్ళ వాళ్ళూ వారం పాటు ఒక్కొక్కరి[...] చొప్పున వీధి గుమ్మం పాచి చేయించడ[...] అక్కడ అద్దెకున్న వాళ్ళ బాధ్యత అని[...] నిర్ణయంట.

సుందరమ్మగారు తప్ప ఆ నాలుగు వాటాల[...] వాళ్ళూ పని మనుషుల్ని పెట్టుకున్నారు. వంతుల ప్రకారం వాళ్ళు చేసేస్తారు. ఏ దాసీది[...] అయినా నాగా పెడితే ఆ బాధ్యత ఆ వాటా[...] ఇల్లాలిదే.

తమాషా ఏమిటంటే ఆ వీధి గుమ్మం[...] శుచీ శుభ్రతలు ఆ ఇంటి యజమానురాల్పైన[...] సుందరమ్మవి. కాని ఆవిడ చేత్తో ఆవిడ[...] సొంత గుమ్మంలో చీపురు వెయ్యడం ఎవరూ[...] చూశ్చేదు!

బాగుంది. నలుగురు కోడళ్ళు ఉండగా[...] అత్తగారికేం ఖర్మ! వీధి పాచి మాటపోనీ.... ఆవిడ ఇంట్లో దాసీది లేదే, మరి ఆ పని[...] ఎవరు చేస్తారుట?

'ఎందుకు చెప్పండి ఆ[...]వరు చేస్తారో[...]

---

సుందరమ్మగారి నాయకత్వంలో ఆ నాలుగిళ్ళ ఆడవాళ్ళూ మకార త్రయంలోపడి మనుగడసాగిస్తున్నారు. ప్రమద గణాన్ని అంతగా ప్రభావితం చేసిన ఆ ముఖ్యమైన మూడూ యివి: ఒకటి మడి, రెండు మైల, మూడు ముట్టు. చిన్నా పెద్దా ఉన్నతర్వాత ఇబ్బందులు తప్పవుగా!

---



వారినే అడిగి, మామగారి మనసు నొప్పించడం!" అంటూ రేవతి కొంటెగా నవ్వింది.

మధూ ఏదీ అంత నవ్వులాటగా తేలికగా తీసుకోలేదు. అప్పటికే అతను ఎంతో సీరియస్ అయిపోయాడు.

"అసలు నిన్నటినుంచే మనపంతుల దాసీది చేసేసింది కాబోలు, నేను మరచేపోయాను. ఆరున్నర అయిందాకానే లేవనేలేదు. అంత పొద్దెక్కే దాకా, శుక్రవారం పూటా నలుగురు వచ్చే పోయే వీధి గుమ్మం అలా ఉంచెయ్యడం ఎంతో పాపంట. అత్తగారు కేక వేస్తూంటే అదెవరో అనుకున్నా". అంటూ యథాలాపంగా చెప్పి రేవతి మధూ ఆలోచనాగ్నిలోకి మరింత ఆక్సిజన్ ఇచ్చింది.

పిల్లా పాపా ఉన్న కొంపలో కామన్ ఎంట్రన్స్ ఎప్పుడూ నీట్‌గా ఉంచాలన్న విషయంతో మధూకి పేచీ లేదు. ఎవరికీ ఉండదేమో కూడా. కాని ఆ గేటుదాటి లోపలికి వస్తే కామన్ హాలులాంటిది ఒకటుంది. అక్కడ్నుంచే నాలుగు వాటాలకీ వేరు వేరు గుమ్మాలు పక్కలకీ వెనక్కీ ఉన్నాయి. ఆ కామన్ హాలులో ఎలక్ట్రిక్ బల్బు అంటూ లేదు. రాత్రి తెల్లవార్లూ అక్కడ చీకటి రాజ్యం చేస్తుంది.

ఓ యింటి అబ్బాయికి తేలు కుట్టింది. మరో యింటి ముసలాయన జోళ్ళు పెట్టుకుంటే పోయిందీ ఆ హాలులోనే అని కిట్టని వాళ్ళ ప్రచారం. పోనీ ఆ మాట అలా ఉంచి, శుక్రవారం పాపం అనే సెంటిమెంటు పక్కకి తప్పించి, నాలుగిళ్ళ వాళ్ళు వారి వారి వాటాలకి చేరే ముఖ్య ప్రదేశంలో రాత్రివేళ దీపం ఉండాలా ఒద్దా?

ఇది అశుభమా? శుభమా?

అదే ప్రశ్న మర్నాడు మధూ సుందరమ్మగార్ని అడిగాడు.

అంతే.

ఆవిడ అత్తగారి తనంమీద, ఆవిడ కలలో కూడా ఊహించి ఎరగని పిడుగుపడింది!

ఆవిడ తిట్టవి తిట్టులేదు!

ఆ క్షణం ఖాళీ చేసి పొమ్మంది.

నిజానికి మధూ యింటిపట్టున ఉండి యిలాంటి వాటిల్లో జోక్యం కలుగచేసుకునే మనిషికాదు. వారంరోజులు ఫ్లూవచ్చి యింట్లో గడపవలసి వచ్చింది. మూడ్రోజులు వరుసగా శలవలు వచ్చాయి. ఇవన్నీ కాక అతని ఆఫీసు ఆ యింటికి బాగా దగ్గిర, ఓ విధంగా యింటి నాలుగ్గోడల మధ్యా బందీ అయి కాస్త సునిశితంగా పరిశీలిస్తే అతని కళ్ళలో బడిన దృశ్యాలు ఎన్నని!

మరి లోకంలో తక్కిన వాళ్ళు ఎలా బతుకుతున్నారో తెలీదుగాని సుందరమ్మగారి నాయ

# ఆంధ్రభూమి
సచిత్రవారపత్రిక

# వంటల పోటీ!!

## పురుషులకు మాత్రమే!

వంటకం రుచిగావుంటే 'ఆహా! నలభీమపాకం' అంటారు మనవాళ్ళు. అంటే వంట విషయంలోకూడా ఆనాడు పురుషులదే ఆధిక్యత అని ఒప్పుకోవాలి. మళ్ళీ మధ్యకాలంలో మగవాళ్ళు వంట మర్చిపోయారు. కానీ ఇటీవల స్త్రీల ఉద్యోగాల పుణ్యమా అంటూ మగవాళ్ళకూడా తప్పనిసరిగా చెయ్యి కాల్చుకోవలసి వస్తోంది. అంటే వంటలో కనీస విజ్ఞానం మగవాళ్ళకుకూడా అవసరం అనిపిస్తోంది.

ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఉగాది సందర్భంగా ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక తరఫున కేవలం పురుషులకు మాత్రమే ఒక ఆకర్షణీయమైన వంటల పోటీని నిర్వహించాలని నిశ్చయించాము. కాబట్టి ఉత్సాహంగా కొత్తరకం వంటలు చేయగల పురుషులకు ఇదే మా ఆహ్వానం.

మొదటి బహుమతి : ప్రెషర్‌కుక్కర్
రెండవ బహుమతి : స్టీల్ కారియర్
మూడవ బహుమతి : కిరోసిన్ (గాస్) స్టవ్
3 కన్సొలేషన్ బహుమతులు : కాఫీ పర్కొలేటర్స్

పోటీకి నియమనిబంధనలు:

- ★ ఒకరు ఒక్క వంట గురించి మాత్రమే వ్రాయాలి.
- ★ అది కొత్తరకం వంట అయివుండాలి.
- ★ ఆ వంట పిండివంట, కూర, చట్నీ–శాకాహారం, మాంసాహారం ఏదయినా కావచ్చు.
- ★ ఒక అరఠావుకి మించకుండా కాగితానికి ఒకవైపునే వ్రాయాలి.
- ★ వంట తమ స్వంతమేనని చెబుతూ హామీ ఇవ్వాలి
- ★ రచనతోపాటు పాస్‌పోర్ట్ సైజు ఫొటో జతచేస్తూ తమ అడ్రసు స్పష్టంగా వ్రాయాలి
- ★ ప్రచురణార్హంకాని రచనలు, ఫొటోలు తిరిగి కావాలనుకునేవారు స్టాంపులు అంటించి అడ్రసు రాసిన కవరు తప్పకుండా జతచెయ్యాలి.
- ★ వంటలు–ఎడిటర్, ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక, 36, సరోజినిదేవి రోడ్, సికింద్రాబాద్–3 కి పంపాలి

పోటీకి రచనలు చేరవలసిన ఆఖరుతేదీ మార్చి 14



**పిసినారి**

"పిసినారి అంటే ఎవరు నాన్నా?" అడిగాడు గోపి.

"ఎవరడిగినా డబ్బులు సరిగా ఇవ్వని వాడు" అన్నాడు రామారావు.

"నాన్నా! ఓ పదిరూపాయలు ఇవ్వవూ" తక్కున అడిగాడు గోపీ.

—పి. కుమార్‌రాజా (నూత్రిపూడి)

కత్వంలో ఆ నాలుగిళ్ళ ఆడవాళ్ళూ మకార త్రయంలోపడి మనుగడసాగిస్తున్నారు. ప్రమద గణాన్ని అంతగా ప్రభావితం చేసిన ఆ ముఖ్య మైన మూడూ యివీ: ఒకటి మడి, రెండు మైల, మూడు ముట్టు. నాలుగిళ్ల ఆడవాళ్ళు చిన్నా పెద్దా అంటూ ఉన్న తర్వాత ఏదో ఓ యింట్లో యిందులో ఏదో ఓ దానికి లోనుగాక తప్పదుగదా!

"పిన్నిగారూ. అలమారలో ఆవకాయ జాడీ ఉంది, పని చెప్పానని అనుకోక, కాస్త యిలా వచ్చి వడ్డిస్తారా, తీరా సమయానికి అవతల తగలడ్డాను నేనూ!"

"ఆ పోయిన తను మా తోడికోడలుకి స్వయంగా మరిదితమ్ముడుట. మాకూ మల్లాది వారికీ పురిటి పుణ్యాలున్నాయని మా బావగారు చెప్పేవారు. అయితే అత్తయ్యా, పక్షిణీపడితే సరిపోతుందంటారా, లేక....?"

"ఇప్పుడయితే పిదపకాలం వచ్చి కాఫీలు తాగేస్తున్నాం కాని మా రోజుల్లో అయితే అట్ల తద్ది నోము పడితే వచ్చి మంచినీళ్ళు పుచ్చుకునే వాళ్ళంకాదు.... రోజంతా "మడిబట్ట ఎవరు ముట్టుకుంటారో" అని బెంగపెట్టుకు చచ్చేవాళ్ళం అంటే నమ్మండి"

ఏ సంభాషణ ఎటు సాగినా యీ కేంద్రం చుట్టూ యిదిగో యిలాగే తిరిగేది.

ముందువాకిలి పెద్ద మెట్టుమీద సుందరమ్మ గారు కూచునేది. అటూ ఇటూ కింద మెట్ల మీద కనీసం రెండిళ్ల వాళ్లలో ఒక్కొక్కర యినా చేరేవారు. ఆ చుట్టుపట్ల తప్పనిసరిగా నలుగురైదుగురు పిల్లలుండేవారు. మహోత్సా హంతో మకారత్రయం ముఖ్య బిందువుగా లోకవృత్తం అక్కడ పునరావృత్తం అయేది.

నుదుటను పట్టిన చెమటతో, దడదడ కొట్టు కుంటున్న గుండెతో ఓ నాడు పిల్లలిద్దర్నీ చెవో



సమర్థుడు

"హరిశ్చంద్రుడు ఎలాంటివాడు?" రవిని నిలబెట్టేరు మాష్టారు.

"దేనికైనా, చివరికి భార్యనుకూడా అమ్మగల సమర్థుడుసార్...." ఠక్కున జవాబు

—ఎర్రోజు సత్యం (చీర్లవంచ)

చేత్తో పట్టుకుని బరబరా బయటకి లాక్కొచ్చేశాడు మధు. ఇద్దర్నీ ఏదో మేటనీకి పంపేసి ఉస్సూరని చతికిలబడ్డ మొగుణ్ణి చూసి, ముక్కుమీద వేలేసుకుంది రేవతి. అతను చెప్పింది యిదీ:

"స్కూళ్లలో త్రీ ఆర్స్ నేర్పుతారని విన్నాను. ఇళ్లలో చిన్నప్పట్నుంచీ యింతగా త్రీ ఎమ్స్ నేర్పిస్తారని యీ మధ్యనే తెలిసింది ఇంతగా "మూఢ విజ్ఞానం" ప్రతిక్షణం నూరిపోస్తూంటే పిల్లలెందుకైనా పనికొస్తారా! పరిశుభ్రంగా శరీరం ఉంచుకోమని చెప్పడమే కాక ఆరోగ్యకరంగా ఆలోచించేలా పిల్లల్ని తయారు చెయ్యడం ప్రతి తల్లిదండ్రుల కనీస కర్తవ్యం కదూ!"

కాలికి బలపంకట్టుకుని వాళ్ళిద్దరూ రెండ్రోజులపాటు తిరిగి, అందులో సగం అంతకు రెట్టింపు అద్దెకి. వేరే పూర్తిగా వీళ్ల క్రిందే ఉన్న పోర్షన్‌లోకి వచ్చేశారుట.

అంతా విని, నేను నవ్వుతూ అన్నాను.

"చెడు ప్రభావం నుంచి పిల్లన్ని తప్పించే నీ వ్యథ అర్థమయ్యిందిగాని అది నీ దొక్కడిదే కాదుగా, మిగిలిన మూడు వాటాల వాళ్లకీ పిల్లలున్నారని చెబుతున్నావ్, ఆ తల్లిదండ్రులూ వాళ్ళ పిల్లల్ని ప్రేమిస్తూనే ఉంటారుకద, వాళ్ళెందుకు అన్నీ తెలిసి అక్కడే ఉంటున్నారంటావ్?"

"దానికి నేనేం జవాబు చెప్పేది! మేం లాజికల్ పోస్టు గ్రాడ్యుయేషన్ చేసిన ఆ రోజుల్లో నలుగురం ఎగ్జామ్ యిచ్చాం. నా కొక్కడికే ఫస్టుక్లాసు వచ్చింది. ఒకడికి సెకండ్‌క్లాస్ యిద్దరికి థర్డు క్లాసూ వచ్చేయి, వాళ్ళెందుకు దాంతోనే రాజీపడ్డారంటే నేనేం చెప్పగలను?"

వాడి రీజనింగుకి ముగ్ధుణ్ణయ్యాను నేను. అయినా ఊరుకోలేదు.

"వాటాలు సదుపాయంగా ఉన్నాయనీ, అద్దె తక్కువనీ, మరొకటి దొరకవనీ ఉండిపోయారేమో!"

"పోతుందేమో అని కామన్ హాల్లో బల్బు పెట్టించని మనిషి, అద్దె తక్కువని ఎందుకిచ్చింది అంటావ్?

పాయింటే, వెర్రిమొహం వేశాను నేను.

"ఒకటే అయుంటుంది. తన వ్యక్తిత్వం చాటుకోడానికి చదువుకోని ఏ సగటు ఆడది అయినా అత్తగారితనం ప్రదర్శిస్తూ ఉంటుంది. సుందరమ్మగారి జీవితంలో పెద్దలోటు మొదటి నలుగురూ ఆడపిల్లలు కావడమే. ఆఖరి వాడికి నాలుగేళ్ళు. వాడెప్పుడు ఎదగను కోడలెప్పుడు రాను, ఆవిడ కోరిక ఎప్పుడు తీరను! అందాకా...." వాడు చెప్పకుండానే గ్రహించి విరగబడి నవ్వేను. ఈ సీరియస్‌నెస్ చాటున ఇంత హాస్యం దాగి ఉందా!

✱


# తృప్తి తృప్తికి తగ్గ ఆనందం అంబీస్ ఊరగాయలతో

రుచి చూడండి




16కు పైబడ్డ ఎన్నెన్నో రుచికరమైన రకాలు



అంబీస్ రుచికరమైన ఊరగాయలు అమ్మ అనుభవంతో

Ambi's

3869 FPO

తయారుచేయువారు:
అంబీస్ పికిల్స్ & కాండిమెంట్స్ ఆఫ్ ఇండియా

ఎగుమతిదారులు:
వెస్టర్న్ ఎక్స్‌పోర్ట్సు (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
19, నీలకంఠ మెహతా స్ట్రీటు
టి. నగరు, మద్రాసు-17, ఫోను: 447355